
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 26 ఆగస్టు 2025 పేజీలు : 10





10 లో..

### అభివృద్ధి 'పనుల జాతర 'కు శ్రీకారం

## అక్రమం కాదు..... సక్రమ నిర్మాణమే

**ఆగస్టు 25, (ప్రజాజ్యోతి ప్రతినిధి) :**

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలో కందగట్ల మహిపాల్ రెడ్డి హెచ్ఎండిఏ ద్వారా పూర్తిస్థాయి అనుమతులు పొంది ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నట్లు స్పష్టమైనది..... ప్రజాజ్యోతి పత్రికలో సోమవారం నాడు ఫంక్షన్ హాల్ అక్రమంగా నిర్మిస్తున్నట్లు వార్త ప్రచురితమైంది. దీనిని సోమవారం నాడు గ్రామపంచాయతీ అధికారులు అన్ని అనుమతి పత్రాలను పరిశీలించి పూర్తిస్థాయిలో ఈ ఫంక్షన్ హాల్ కు హెచ్ఎండిఎ ద్వారా అనుమతులు పొందినట్లుగా నిర్ధారించారు. ప్రజాజ్యోతి పత్రికలో వచ్చిన వార్త పొరపాటుగా ప్రచురించినట్లుగా నిర్ధారించారు.

ఇందిరమ్మ ఇండ్ల మెటీరియల్‌లో ఇబ్బందులు

# కలుగకుండా నోడల్ అధికారి చొరవ తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆగస్టు 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మెటీరియల్ విషయాలలో ఇబ్బందులు కలుగకుండా నోడల్ అ ధికారిగా గృహ నిర్మాణ శాఖ పీడి చొరవ తీ సు కోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పా రు. సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వ హించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమా వేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక ట్యాక్స్ ను పంచాయతీ రాజ్ శాఖ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మిర్యాలగూడ నియోజక వర్గ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కు 1000 మెట్రిక్ టన్నుల ఇసుకను ఇచ్చేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ తీర్మానించింది. అలాగే మూసి పూర్తి స్థాయిలో ప్రవహిస్తున్నందున పరివాహక ప్రాంతంలో అందుబాటులో నదీ తీర ప్రాంతం నుండి ఇసుకను తతీసేందుకు కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, డిపిఓ వెంకయ్య, గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, గ్రౌండ్ వాటర్ డి డి రమాదేవి, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఇంజనీర్ శాంతకుమారి, టీజీఎండిసి పిఓ మధు, హాజరయ్యారు.





## బాధితుల పిర్యాదులపై తక్షణ చర్యలు

### జిల్లా ఎస్పీ

48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యం ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్


2

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


2లో

డ్రాగన్ సాగు రైతన్న బాగుబాగు వ్యవసాయం అంటే దండగ కాదు పండుగే..... వ్యవసాయం చేస్తే నష్టాలే కాదు లాభాలు కూడా అధికంగా ఉంటాయని నిరూపిస్తున్నాడు విశ్రాంత ఉద్యోగి ప్రొఫెసర్ డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు (శ్రీ శ్రీ)

## డ్రాగన్ సాగు...
# రైతన్న బాగుబాగు

- వ్యవసాయం దండగ కాదు..... పండుగే అంటున్న ప్రొఫెసర్
- వ్యవసాయంలో నష్టాలే కాదు లాభాలు కూడా ఉంటాయి
- సేంద్రీయ పద్ధతిలో డ్రాగన్ ఫ్రూట్ సేద్యం
- విశ్రాంతి ఉద్యోగి వినూత్న ఆలోచకు శ్రీకారం
- సిరులు కురిపిస్తున్న డ్రాగన్ సాగు
- ఆర్గానిక్ పంటతో ఆరోగ్యాలు బాగు
- ప్రొఫెసర్ డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు.(శ్రీ శ్రీ)



# డ్రాగన్ సాగు... రైతన్న బాగుబాగు

**వ్యవసాయం దండగ కాదు..... పండుగే అంటున్న ప్రొఫెసర్ శ్రీనివాసరావు**

**వ్యవసాయంలో నష్టాలే కాదు లాభాలు కూడా ఉంటాయి**

**సేంద్రీయ పద్ధతిలో డ్రాగన్ ఫ్రూట్ సేద్యం**

**విశ్రాంతి ఉద్యోగి వినూత్న ఆలోచకు శ్రీకారం**


**సిరులు కురిపిస్తున్న డ్రాగన్ సాగు**

**ఆర్గానిక్ పంటతో ఆరోగ్యాలు బాగు**

**ప్రొఫెసర్ డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు. (శ్రీ శ్రీ)**

హుజూర్ నగర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):

డ్రాగన్ సాగు రైతన్న బాగుబాగు వ్యవసాయం అంటే దండగ కాదు పండుగే..... వ్యవసాయం చేస్తే నష్టాలే కాదు లాభాలు కూడా అధికంగా ఉంటాయని నిరూపిస్తున్నాడు విశ్రాంత ఉద్యోగి ప్రొఫెసర్ డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు (శ్రీ శ్రీ) సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు వ్యవసాయ కుటుంబంలో పుట్టి హుజూర్ నగర్ లో ఒకటి నుండి ఇంటర్



వరకు ప్రభుత్వ పాఠశాలలో బీఎస్సీ కోదాడ కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్ ఉస్మానియా యూనివర్సిటీ చదువుకొని ఆంగ్ల ప్రొఫెసర్ గా దేశ విదేశీ యూనివర్సిటీలో ఆంగ్ల ప్రొఫెసర్ గా పని చేశాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయం సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం పంటల మార్పిడి నీ ప్రోత్సహిస్తున్న నేపద్యం లో వినూత్న ఆలోచకు శ్రీకారం చుట్టి డ్రాగన్ ఫ్రూట్ సేద్యాన్ని చేయాలనితన సొంత ఊర్లో ఉన్న ఐదు ఎకరాలలో డ్రాగన్ ఫ్రూట్ సాగు ప్రారంభించారు.ఎకరాకు 5500 మొక్కలు చొప్పున 22 వేల డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను నాటాడు.

**వ్యవసాయంపై మక్కువ**

తాను వ్యవసాయ కుటుంబంలో జన్మించి పెద్ద పెద్ద చదువులు చదివిన తనకి చిన్నతనం నుండి వ్యవసాయం అంటే మక్కువ ఉండదంతో ఆ మక్కువతోనే వ్యవసాయం చేయడం ప్రారంభించి



నేడు లాభాలు గడుస్తున్నానని తెలిపారు.

**పంట వేసే విధానం**

డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు నాటేందుకు పోల్స్ నిర్మాణం అవసరం. ప్రత్యేకంగా తయారు చేయించిన పది అడుగుల పోల్సును ఇందుకు ఉపయోగించాల్సి ఉంటుందని పోల్స్ మధ్య పది అడుగుల దూరంతో పాటు బోదేల మధ్య ట్రాక్టర్ తిరిగేందుకు వీలుగా 16 అడుగుల స్థలం వదిలేశారు అన్నారు. అయితే ఈ మొక్కలను ట్రెల్లిస్ మెథడ్ రింగ్ సిస్టం అనే రెండు విధాలుగా నాటుకోవచ్చు రింగ్ సిస్టం లో ఎకరాకు 2000 మొక్కలు నాటుకోవచ్చు ఇందుకు సుమారు ఎకరాకు 5 లక్షల ఖర్చు వస్తుందని ట్రెల్లిస్ మెథడ్ లో అయితే ఎకరాకు 5500 మొక్కలు నాటుకోవచ్చు ఈ పద్ధతిలో సాగు చేసేందుకు ఎకరాకు 16 లక్షలు ఖర్చు వస్తుందని డాక్టర్ శ్రీనివాసరావు ట్రెల్లిస్ మెథడ్ లో పంటను సాగిస్తున్నారని ట్రెల్లీస్ మెథడ్ లో రెండు పోల్స్ మధ్య ఇరువైపులా 16 మొక్కలు నాటుకోవచ్చు పోలుకు ఇరువైపుల జింక్ కోటెడ్ రాడ్స్ నాలుగు ఎంఎం వైర్ రెండు వరుసలు చొప్పున ఉండడంతో మొక్క దీనిపై వేలాడుతూ పెరుగుతుందని అన్నారు.

**సిరులు కురిపిస్తున్న డ్రాగన్ సాగు**

డ్రాగన్ ఫ్రూట్ సాగులో మంచి మెలకువలను పాటిస్తే ఎకరాకు ఐదు నుండి నుండి పది లక్షల వరకు పొందవచ్చు..... ఒక ఎకరాకు దిగుబడి 10 టన్నుల నుండి 15 వరకు వస్తుందని వీటిని స్థానిక వ్యాపారులకు హైదరాబాద్ మార్కెట్లో ఎగుమతి చేయవచ్చు కిలో ధర 100 రూపాయలు పైన పలుకుతుంది.నాకు ఐదెకరాల పొలం ఉంది. తక్కువ ఖర్చుతో ఎ క్కువ లాభం వచ్చే పంటలు సాగు చేయాలనే ఆలోచనతో డ్రాగన్ ఫ్రూట్స్ గురించి తెలుసుకున్నాను. మూడు ఎకరాల్లో రెండు వేల మొక్కలు నాటాను. దాదాపు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఖర్చు అయింది. 18 రకాల డ్రాగన్ ఫ్రూట్స్ ని సాగు చేస్తున్నట్టుగా తెలిపారు. ఇవన్నీ కూడా సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తే దిగుబడి ఎక్కువగా వస్తుంది. సేంద్రియం ఎరువులను కొనుగోలు చేసి, తయారు చేస్తున్నా. ఎరువులు, మందులు పిచికారీ చేసేందుకు, పండ్లను కోసేందుకు అవసరమైన కూలీలను ఏర్పాటు చేసుకొని పండ్లను అమ్మకానికి పంపిస్తున్నా.... డ్రాగన్ ఫ్రూట్ తో పాటు మిగిలిన కొంత స్థలంలో మామిడి మొక్కలు నాటి పండ్ల పెంపకం చేపట్టా. డ్రిప్ సాయంతో మొక్కలకు నీరు అందిస్తున్నా. 85 క్వింటాళ్ల వరకు దిగువడి రావడంతో రూ.6లక్షల నుంచి రూ.7 లక్షల వరకు ఆదాయం పొందుతున్నా.

**పోషకాల పండు**

డ్రాగన్ ఫ్రూట్లో ఎన్నో అద్భుతమైన పోషకాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుందని.. అంతేకాకుండా ఐరన్, జింక్, మాంసకృత్తులు, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి పోషకాలు ఈ పండులో దండిగా ఉంటాయంటున్నారు. ఇవి అనేక రకాల గుండె జబ్బులు, షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేయడం అధిక బరువు, డెంగ్యూ రోగుల హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటుంది. రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు గర్భిణీ స్త్రీలకు దివ్య ఔషధం, కీళ్లనొప్పులు తగ్గిస్తుంది.

డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు (శ్రీ శ్రీ)

కొత్తగా డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు చేయాలని ఆసక్తి ఉన్నవారికి ఎలాంటి సలహాలు సూచనలు కావాలన్నా ఈ నెంబర్ లో 9618300450 సంప్రదించవచ్చునని డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు శ్రీశ్రీ తెలిపారు.

# బాధితుల పిర్యాదులపై తక్షణ చర్యలు.. జిల్లా ఎస్పీ

**48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న**

**ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యం**

**ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్గొండ ఆగస్టు 25(ప్రజా జ్యోతి)

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వారం రోజులపాటు అన్ని గ్రామాలలో శానిటేషన్ పనులు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్**

సూర్యాపేట కలెక్టరేట్,ఆగస్టు 25(ప్రజాజ్యోతి):

త్రాగునీరు,శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు.సోమవారం కలెక్టర్ సమావేశ మందిరం నందు జిల్లా నీరు మరియు పారిశుద్ధ్య మిషన్ కమిటీ (డి డబ్ల్యు ఎస్ ఎం) సమావేశం జిల్లా కలెక్టర్ అండ్ కమిటీ ఛైర్మన్ అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్,త్రాగునీరు, పారిశుధ్యం,హెల్త్, ఇనిస్టిట్యూషన్లో టాయిలెట్స్, తాగునీరు, శానిటేషన్, మిషన్ భగీరథ టాప్ కనెక్షన్స్ ప్రణాళిక తయారు చేయుట, వనమహోత్సవం గురించి కమిటీ సమావేశంలో చర్చించడం జరిగింది.ప్రతి అధికారి తమకు సంబంధించిన పనులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా పంచాయతీ సిబ్బంది గ్రామాలలో వర్షాలు పడి తగ్గినందువలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువలన దోమలు ఎక్కడ ఎక్కువ ఉన్నాయో అక్కడ స్పెషల్ డ్రైవ్ కింద వారం రోజులపాటు ఫాగింగ్, స్ప్రే మెషిన్ల ద్వారా శానిటేషన్ పనులు చేపట్టాలని,ఆర్ బ్ల్యూఎస్ వారు నీటిని టెస్టింగ్ ల్యాబ్ లకు పంపి పరీక్షలు జరిపించాలని,జిల్లా వైద్యాధికారి పీహెచ్సీలలో టాయిలెట్స్ ఏవిధంగా ఉన్నవి , ఎక్కడ అవసరం ఉన్నావో నివేదిక సమర్పించాలని, అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్ లేనందువలన అక్కడ కూడా టాయిలెట్స్ ఏర్పాటు చేయుటకు గాను ప్రతిపాదన సమర్పించాలని జిల్లా డిడబ్ల్యు అధికారికి సూచించారు.వన మహోత్సవంలో భాగంగా ఖాళీ ప్రదేశాలలో,ఇరిగేషన్ కాల్వ గట్ల మీద,ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్లో,రెసిడెన్షియల్ హాస్టల్స్ లో,పాఠశాలలో మొక్కలు నాటే విధంగా ఏర్పాటు చేయాలని అటవీ శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు,డీఎఫ్ఓ సతీష్,డీఈఓ అశోక్,డిపిఓ యాదగిరి,ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ అధికారి దయానందరాణి తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ కోసం డీలర్ల ప 'రేషన్'.."

## కమిషన్ బకాయిలను వెంటనే చెల్లించాలి..

### తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మండల రేషన్ డీలర్లు



**తుంగతుర్తి, ఆగస్టు 25, (ప్రజా జ్యోతి):** రేషన్ డీలర్లకు పెండింగ్‌లో ఉన్న కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని సోమవారం స్థానిక తహసిల్దార్ దయానందం కు మండల రేషన్ డీలర్లు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓర్సు వెంకన్న మాట్లాడుతూ.. రేషన్ డీలర్లకు 5 నెలల నుండి కమీషన్ రావడంలేదని దీంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులకు అనుగుణంగా ప్రజలకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తున్నామన్నారు. రేషన్ డీలర్లకు ప్రభుత్వం నుండి ఏప్రిల్ నెల వరకు కమిషన్ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కమిషన్ డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల ఉపాధ్యక్షులు అబ్బ గాని శోభారాణి, గౌరవ అధ్యక్షులు ఈగ లక్ష్మయ్య, డీలర్లు రేణుక, ఉప్పలమ్మ, శ్రీధర్, వెంకట నరసయ్య, విజయ్ కుమార్, వేణు, యాకయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బంటు వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ, ఆగస్టు 25,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లికి చెందిన బంటు వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈనెల 20 21 22 తేదీలలో మేడ్చల్ జిల్లా గాజులరామారం లో జరిగిన రాష్ట్ర నాలుగవ మహాసభలలో వెంకటేశ్వర్లను అధినాయకత్వం ఎంపిక చేశారు. సోమవారం స్థానికంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఐ జిల్లా నాయకత్వం నామీద నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద ప్రజలను మమేకం చేసుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి రావలసినటువంటి యూరియా కోటాను యుద్ధ ప్రాతిపదిక పైన పంపించాలని, ఇప్పటికి రైతులు యూరియా కోసం ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఇబ్బందులు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి అన్ని హామీలను బేషరతుగా అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను కూడా పార్టీలకతీతంగా చూసి అర్హులైన పేదవారి అందరికీ ఇండ్ల నిర్మాణం కోసం అవకాశం కల్పించాలన్నారు. ఈ సమస్యలన్నిటిమీద ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు.



# రైతులకు సరిపడా యురియను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సప్లై చేయాలి

**నార్కట్ పల్లి, ( ప్రజా జ్యోతి):** రైతులకు యూరియాను సకాలంలో అందించడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలంఅయయని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల వ్యవసాయ అధికారి గౌతమ్ గారికి వినతి పత్రం ఇచ్చి ఆఫీస్ ముందు రైతులతో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చలగాటమాడొద్దని

వ్యవసాయ శాఖ మంత్రి రైతన్నలను నిర్లక్ష్యం చేయొద్దనని తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని దీనివల్ల రాష్ట్రంలో రైతాంగం రోడ్లమీదకి వచ్చి క్యూ లైన్ లో నిలబడి తీవ్రమైన ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం యూరియా కోసం బారులు తీరుతున్నారని అనేకమంది అస్వస్థత గురై గాయాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం పెట్టుబడిదారులకు ఊడిగం చేసే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగం పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కోసం లైన్ కట్టేది రైతులే కాదు వాళ్ళు పనికిరాని వాళ్ళు, రోడ్లమీద తిరిగేవాళ్లు అని నీశిగ్గు గా మాట్లాడుతూ రైతన్నలను అపాస్యం చేసాడని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్,ఆమనగంటి ఐలయ్య,దండు రవి, కల్లూరి కంట్ల మహేశ్వర్, నన్నేసాబ్, దండు శంకర్,మిరియాల రాములు లింగస్వామి, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ప్రారంభించిన ఎంపిడిఓ దేవేందర్ రావు

### - ముఖ్య అతిథులుగా మండల ఎంఈఓ మన్నె అగ్గిరాములు, స్థానిక ఎస్ఐ యం తేజం రెడ్డి

**గుండాల ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** గుండాల మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్



జిల్లా స్థాయి ఎంపిక కొరకు అండర్ 14 అండర్ 17, మండల స్థాయిలో రెండు రోజులు నిర్వహించుకునే స్కూల్ లెవెల్ గేమ్స్ ను మండల విద్యాధికారి మన్నే అగ్గి రాములు ,మండల అభివృద్ధి అధికారి దేవేందర్ రావు ,స్థానిక ఎస్సై తేజం రెడ్డి మరియు స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రకళ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఏ నర్సిరెడ్డి, జి అమరేందర్ వి కృష్ణవేణి,పి మహేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

**వలిగొండ ఆగస్టు 25 ప్రజా జ్యోతి**

భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండలంలోని స్థానిక సమస్యల పైన సోమవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి హాజరై ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్య కార్యక్రమాలు , ఊరికి దగ్గరగా ఉన్న కల్వట్లనిర్మాణం, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామాల్లో, మరియు ఇతర గ్రామాలను కలుపుతూ ఉన్నటువంటి రోడ్లను పునర్ నిర్మించి మరమత్తులు చేపట్టాలి, రైతులకు అందించే ఉచిత విద్యుత్తు ఈ మధ్యకాలంలో తక్కువ సమయం అందిస్తున్నారు, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు నాణ్యమైన 24 గంటల వ్యవసాయ విద్యుత్తు అందించాలి లేనియెడల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు. భీమలింగం హై లెవెల్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట, స్థానిక ఎమ్మెల్యే గారు చొరవచూపి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బు నాది గాని కాలువ పనులను వెంటనే పూర్తి పూర్తి చేసి నీటి విడుదల చేయాలి. మండల కేంద్రంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. మండలంలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులు, గంజాయి మహమ్మారిని అరికట్టాలి. వలిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు కల్పించాలి. అదేవిధంగా మండల కేంద్రంలో రెండో వార్డు, మూడో వార్డులో ప్రజలకు నీటి కొరతను తీర్చాలి ఇవే కాకుండా ఇంకా అనేక స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ తరపున డిమాండ్ అనంతరం తహసిల్దార్ జి.దశరథ కి మెమోరండం అందించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, బంధారపు లింగస్వామి, జిల్లా నాయకులు ఎలిమినేటి వెంకటేశం ,కందుల తానీషా, రాచకొండ కృష్ణ, మందారపు రాములు , మందుల లక్ష్మి ,మైసొల్ల రామ నర్సు, బచ్చు శ్రీనివాస్, బొడిగె ఆనంద్, రావుల పద్మారెడ్డి, మండల నాయకులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, లోడే లింగస్వామి, ఎదురుగట్ల వెంకటేశం, మందడి రంజిత్ రెడ్డి, కొత్త రామచంద్రం, పిన్నింటి నరేందర్ రెడ్డి, దయ్యాల వెంకటేశం, ఆవుల శీను,రేగుర్ అమరేందర్, రేగు శ్రీధర్, బుంగమట్ల మహేష్, హరికృష్ణ, పబ్బు రమేష్, చెరుకదానయ్య, కట్ట దానయ్య, కీర్తి వెంకటేశం, ఏరువ కృష్ణ, గుర్రం కుమారస్వామి, మండలోజు రాజేశ్వర చారి, నాగేల్లి సందీప్, లాలయ్య, జంగయ్య, ఎర్రవోలు జంగయ్య, గట్టు రాజు, సైదులు రెడ్డి, సురేష్, కట్ట బిక్షం వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు, పాల్గొన్నారు.



# రైతులకు సరిపడా యూరియా అందించాలి...

## పంటల లను కాపాడాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ఏవో ఆఫీస్ ఎదుట ధర్నా




**మిర్యాలగూడ, ఆగస్టు 25,( ప్రజాజ్యోతి ):**

రైతులకు తక్షణమే యూరియా అందించి పంట పొలాలను కాపాడాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏ ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్రం కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని, ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నులయూరియా మాత్రమేఅందించిం దన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, పంటలు సాగు చేసుకొని రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారన్నారు. నెల రోజులుగా సొసైటీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న యూరియా దొరకటం లేదన్నారు. ఇప్పటికే పంట ఏపుగా పెరుగుతుందని ఇలాంటి సమయంలో యూరియా చల్లక పోతే పంట నష్ట పోయే అవకాశం ఉన్నదని దాని ఫలితంగా పంట దిగుబడి తగ్గుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు దఫాలుగా యూరియా చల్లాల్సిఉండగా, యూరియా కొరత కారణంగా ఒకసారి కూడా చల్లలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్రానికి కేటాయించిన యూరియాను తెప్పించడంలో బిజెపి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందనిఆరోపించారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా యూరియా కొరత తీరలేదని విమర్శించారు. సకాలంలో రైతులకు యూరియాఅందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా పంపిన విషయంలో సాకులు చెప్పి తప్పించుకుంటుందని, ఇలాంటి విషయాల్లో కూడా మత రాజకీయం చేస్తుందని ధ్వజమెత్తారు. రైతులుగా అవసరమైన యూరియాను అందించేందుకు కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి అవసరమైన ఏరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. వచ్చిన యూరియా రైతులను ఇబ్బందులు పెట్టకుండా అందించాలనిసూచించారు. యూరియా కొరత నివారించకపోతే భవిష్యత్తులో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఊర్మిళ, అరుణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, గోవర్ధనా, కందుకూరి రమేష్, చౌగాని వెంకన్న, కృష్ణయ్య ఏసు, పులమ్మ, రాజ్యం, కరీం, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు నెలల కమిషన్ మంజూరు చేయాలని ప్రభుత్వానికి వినతి



**ఆలేరు, ఆగష్టు (ప్రజా జ్యోతి) :**

ఐదు నెలల రేషన్ కమిషన్ వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి ఇస్తూ ఆలేరు మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల తహసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ మాట్లాడుతూ ఏప్రిల్ మే జూన్ జూలై వెస్ట్ మాసాలకు సంబంధించి ప్రజా పంపిణీ లో భాగంగా లబ్ధిదారులకు బియ్యం అందజేసిన డీలర్లకు ఆ మాసాలకు సంబంధించిన కమిషన్ ఇంతవరకు మంజూరు చేయకపోవడంతో డీలర్లు ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థిక బాధలతో రేషన్ డీలర్లకు ప్రభుత్వం వెంటనే కమిషన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో రేషన్ డీలర్లకు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాల మేరకు గౌరవ వేతనం ఐదు వేలు, క్వింటాల్ కు మూడు వందల రూపాయలు ఇస్తానని వాగ్దానం వెంటనే అమలు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు సంఘం అధ్యక్షులు దూడల రోశయ్య, మండల ప్రధాన కార్యదర్శి గ్యార ఎల్లయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, డీలర్ల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ అశోక్, నమిలే నర్సింగరావు, సముద్రాల బిక్షపతి, కట్టా రామిరెడ్డి, ఎలుగాల శివ, కందుల దీపకళ, సుక్క రేణుకా, గంధ మల్ల ఇస్తైర, మామిడాల సత్యలక్ష్మి, దయ్యాల సుధాకర్, ఐల భాస్కర్, పెరపు రాములమ్మ, కంద్రా విక్టోరియా, అందే నరేష్, దార సంధ్య, ఈరసారపు రాజేశ్వరి, చౌడబోయిన భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రేషన్ డీలర్ల సమస్య లు పరిష్కరించాలి

## గత 5 నెలలు గా కమిషన్ రావడం లేదని ఆర్డీఓ కు వినతి పత్రం

కోదాడ టౌన్, ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి): రేషన్ డీలర్ల సమస్య లు పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి తీగల అశోక్ కుమార్ , కోదాడ పట్టణ అధ్యక్షుడు అడప రాజేందర్ లు అన్నారు. సోమ వారం కోదాడ పట్టణం లో డీలర్ల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీఓ సూర్యనారాయణ కు వినతి పత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా ప్రభుత్వం తమ కు రావాల్సిన కమిషన్ చెల్లించడం లేదన్నారు. కమీషన్ ఇవ్వక పోవడం తో రేషన్ డీలర్ల జీవితాలు గడవడం భారంగా మారిందన్నారు. కమిషన్ కూడా పెంచాలని డిమాండ్ చేశారు. రేషన్ పంపిణీ కేంద్రాల నిర్వహణ భారంగా మారిందన్నారు.అద్దెలు, కరెంటు బిల్లులు చెల్లించ లేక పోతున్నామన్నారు. ప్రభుత్వం రేషన్ డీలర్ల ను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డీలర్లు ఉన్నారు. కాంపాటి వీరబాబు,గొల్లపూడి శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, సాగర్ల శివరావు ఏడుకొండలు,



చిలుకూరు మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు కోదాడ రూరల్ అధ్యక్షుడు పాశం రమణ, సరస్వతి, ప్రసాద్ , మునగాల అధ్యక్షుడు కేశగాని ఆంజనేయులు ఆమె దగ్గర అధ్యక్షుడు అనంతయ్య, కోటయ్య, రమేష్ పాల్గొన్నారు.

# అన్నదాతలకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

ఆలేరు, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):అన్నదాతలకు సకాలంలో సరిపడే యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ లు విమర్శించారు. సోమవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రైతులకు తక్షణం యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఆంజనేయులు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి తదితర పంటలకు యూరియా అవసరమైనంతగా సరఫరా చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం రైతాంగ సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి యూరియా సరఫరాలో లోపం జరిగిందని స్వయంగా ఒప్పుకోవడమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి నెట్టివేయాలని




కుట్రలు చేస్తోందని, అమెరికా ఒత్తిడికి లోనై రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. పది సంవత్సరాల కాలంనాటి ట్రాక్టర్లను వాడకూడదనే షరతులు విధించడం కూడా రైతులను కార్పొరేట్ ఆధీనంలోకి నెట్టడానికి చేస్తున్న ప్రయత్నమని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు మామిడాల సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, కోశాధికారి బర్మ బాబు, నాయకులు ఇక్కిరి సహదేవ్, పద్మశ్రీ సుదర్శన్, చిరబోయిన కొమురయ్య, మామిడాల బాలమల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్, కొమ్మిడి గోపాల్ రెడ్డి, గడ్డం మంకయ్య, కర్రె స్వామి, పంజాల మురళి, కుర్రి సత్యనారాయణ, కుర్రి మార్కండేయ, దార యాదగిరి, సుంచు రాములు, సిరిమర్తి నర్సయ్య, తదితరులున్నారు.

# కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో సుదీర్ కుమార్ కు సన్మానం

## సుధీర్ కుమార్ ను సన్మానిస్తున్న కుమారి సంఘం రాష్ట్ర నాయకులు

ఆలేరు, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):సోషల్ సామ్రాట్ అవార్డు గ్రహీత గంగాధరి సుధీర్ కుమార్ కు ఘన సన్మానం ఆలేరు పట్టణంలో జరిగింది. సాయి గూడెం కు చెందిన సుధీర్ ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సోషల్ సామ్రాట్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం భువనగిరి శ్రీ సాయి కృప డిగ్రీ, పీజీ కళాశాలలో సుధీర్ ను తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఆలేరు నియోజకవర్గ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ సోషల్ సామ్రాట్ అవార్డు రావడం గర్వకారణమని, సుధీర్ రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డులు అందుకొని కుమ్మరి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జివిలికపల్లి వెంకటేష్, గుమ్మడిల్లి భాస్కర్, మొగిలి నరసింహ, జివిలికపల్లి సత్యనారాయణ, తాడూరి రాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి...

### గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా "పనుల జాతర 2025" కార్యక్రమం

### నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా..

### మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామెల్



**తుంగతుర్తి (మద్దిరాల), ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం పనుల జాతర - 2025 (పనుల ప్రారంభోత్సవం %ల% కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం) లో భాగంగా మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, ముకుందాపురం, ఎంజిఎన్ఆర్ జిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవం,తూర్పు తండా గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు మందుల సామెల్ పాల్గొన్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క పనుల జాతర ద్వారా "పనుల జాతర 2025" కార్యక్రమం చేపట్టారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ద్వారానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రతి గ్రామంలో అవసరమైన పనులను ప్రాధాన్యతగా గుర్తించి, వాటి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కొత్త దిశగా సాగుతుంది అని ప్రజలకు అవసరమైన ప్రతి పని పూర్తి అయ్యే వరకు కృషి చేస్తాం" అని తెలిపారు.గత ప్రభుత్వంలో శిలాఫలకాలకే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయనున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి,వ్యవసాయ తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అవిలమల్లు యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకుల సుంకరి జనార్ధన్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి శ్యామ్ రెడ్డి, మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు ఏల్లు స్వప్న మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాక అమృత, ముకుందాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సొడం శ్రీను,కొమ్ము అంజయ్య, రేసు లింగయ్య, తునికి మల్లయ్య, పాల్వాయి సత్తయ్య, గంట నాగార్జున,ఆయా గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ లో కాఫీ కార్నర్ కేఫ్ ప్రారంభం

### యువత స్వయం ఉపాధిలో రాణించాలి

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ టౌన్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**

కోదాడ ప్రజలకు అందుబాటులో కాఫీ కార్నర్ కేఫ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్ కరెంట్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కాఫీ కేఫ్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉన్నత తమకున్న నైపుణ్యాన్ని ఉపయోగించి వ్యాపారంలో రాణించి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. నమ్మకమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. అనంతరం కేఫ్ నిర్వాహకులు ఎండి జానీ పాషా కు శుభాకాంక్షలు తెలుపుతూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు షేక్ షఫీ, దండా వీరభద్రం, ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం.. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**

సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు అందించే సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి ఆలస్యం కాకుండా చూస్తామన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.నడిగూడెం 15 చెక్కులు,టౌన్ రూరల్ 59 చెక్కులు,మునగాల 42 చెక్కులు మొత్తం 132 చెక్కులకు , ఒక కోటి 32 లక్షల పదిహేను వేలమూడు వందల పన్నెండు రూపాయలు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్లు వాజిద్ అలీ, సరిత, రామకృష్ణారెడ్డి, హిమబిందు, ధ్రువ కుమార్, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షుడు ముస్కు



శ్రీనివాస్ రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్రెడ్డి, కోదాడ మండల ఉపాధ్యక్షుడు ఈర్ల సీతారామరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,గంధం యాదగిరి, పాలకి సురేష్, నలజాల శ్రీనివాసరావు, సుందరి వెంకటేశ్వర్లు, షేక్ షరీఫ్, కోసూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ పై అవగాహన సదస్సు

**రామన్నపేట ఆగస్టు 25 ప్రజా జ్యోతి**

యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రహత్ ఖానం, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఆధ్వర్యంలో పోలీసు శాఖ వారు నిర్వహించారు. ర్యాగింగ్ నిరోధక చట్టం, మరియు ఫోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. రహత్ ఖానమ్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండాలని, స్నేహభావం, సత్సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. అంతే కాకుండా ఫోక్సో చట్టం గురించి తెలియజేసి, ప్రతి విద్యార్థి అవగాహనతో కూడిన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పోస్టర్లు, కరపత్రాల పంపిణీ ద్వారా వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మండల సమస్యలపై బిజెపి పార్టీ మెమోరాండం

**రామన్నపేట,ఆగస్టు 25 ప్రజా జ్యోతి**

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు తహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ కు కి రామన్నపేట మండల సమస్యలపై మెమోరాండం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పాల్గొని మాట్లాడారు. ధర్మారెడ్డి పిలాయిపల్లి కాలువలు త్వరగా పూర్తిచేసి రైతులకు నీరు అందించాల్సిందిగా కోరారు. భూనిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల రహదారులు వర్షానికి గుంతల మయం అయ్యాయని ప్రయాణదారులు ఇక్కట్లు పడుతున్నారని వెంటనే గుంతలు పూడ్చి సమస్యను తీర్చాలని తెలిపారు. గ్రామాలలో పరిశుభ్రత లోపించిందని తగు చర్యలు తీసుకోవాలని కోరారు.రామన్నపేట ప్రభుత్వ దవాఖానను 100 పడకల హాస్పిటల్ గా వెంటనే తీర్చిదిద్దేలా కృషి చేయాలని కోరారు.సుభాష్ సెంటర్ నుంచి బీసీ కాలనీ వరకు డబల్ రోడ్డుకి నిధులు కేటాయించి రోడ్డు వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ,మండల



ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టే రమేష్, సీనియర్ నాయకులు కట్ట యాదయ్య రేపాక యాదయ్య మద్దెలపూరి ఐలయ్య,గజ్జల రాము, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, శివకుమార్,నరేష్, లింగస్వామి,సంజీవ,సైదులు బిజెపి బెల్లి లింగస్వామి,రమేష్ స్వామి, రాజయ్య, ముగ్గు నరసింహ, సుర్వి శేఖర్,శంకర్ రెడ్డి, మహేష్,వీరేష్, గణేష్,గణేష్, అశోక్,సుధాకర్, సైదులు పురుషోత్తం, నరసింహ,మాధవ్, వెంకన్న,సురేష్, వెంకటేష్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## ధర్మా నాయకులు సత్కరిస్తున్న లెక్చరర్స్



**ఆలేరు, ఆగస్టు 25(ప్రజా జ్యోతి)**

:దూరవిద్య, ఉజ్వల భవిష్యత్తు దిశగా అడుగులు అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ ధర్మనాయక్ అన్నారు. ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్‌ను సోమవారం సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ, కోయ, ఆదివాసి మరియు ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ విద్యార్థులకు ఉచిత విద్యా అవకాశాలు కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. యూనివర్సిటీకి అవసరమైన సౌకర్యాలను వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతానని తెలిపారు. ప్రతి కౌన్సిలర్ కనీసం యాభై అడ్మిషన్లు తీసుకురావాలని కోరారు. కౌన్సిలర్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి మూలస్తంభాలు అని ఆయన వ్యాఖ్యానించారు. యూనివర్సిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. స్టడీ సెంటర్%-%058లోని ఆలేరు కళాశాల ప్రిన్సిపాల్ జె. రాజారామ్, కోఆర్డినేటర్ ఎస్. జ్యోతిలు మాట్లాడుతూ ఈ నెల 30 వరకు డిగ్రీ ప్రవేశాలు కొనసాగుతాయని తెలిపారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించే ఈ ఓపెన్ యూనివర్సిటీ ఉద్యోగులు, గృహిణులు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాల్లో పనిచేసే వారికి చదువు కొనసాగించేందుకు ఎంతో ఉపయోగకరమని వివరించారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కోసం ఈ యూనివర్సిటీ డిగ్రీ ఇతర విశ్వవిద్యాలయాల డిగ్రీలకు సమానమని స్పష్టం చేశారు. సెకండ్ ఇయర్, థర్డ్ ఇయర్ విద్యార్థులు ట్యూషన్ ఫీజులు చెల్లించడానికి కూడా ఈ నెల 30 వరకు చివరి అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం స్టడీ సెంటర్ జాక్ట్ కె. ఉపేంద్ర (9550633401) ను సంప్రదించాలని సూచించారు.

## జాగటి ముత్తయ్య గారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి)బీ**



మండల పరిధిలోని చిన్న అడిశర్ల పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు జాగటి ముత్తయ్య గారు మరణించిన విషయం తెలుసుకొని నేడు చిన్న అడిశర్ల పల్లి వారి స్వగృహంలో జాగటి ముత్తయ్య గారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు,ఎకుల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బేతి బాలరాజు కుటుంబానికి పద్మశాలి చేయూత పరామర్శ

ఆలేరు, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): అనారోగ్యంతో మృతిచెందిన బేతి బాలరాజు కుటుంబాన్ని పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సోమవారం ఆలేరు పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలోని బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తక్షణ సహాయంగా ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురారి, చిక్క శ్రవణ్ కుమార్, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు, రమేష్, హాజరయ్యారు.

## రణబోతు వెంకటరెడ్డి మృతి గ్రామానికి తీరని లోటు : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ..

**ప్రజా జ్యోతి ,ఆగస్టు 25 ,ప్రజా జ్యోతి:**



కరివిరాల గ్రామానికి చెందిన రణబోతు వెంకటరెడ్డి మృతి బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలో వెంకటరెడ్డి నివాసంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటరెడ్డి గ్రామంలో పార్టీ బలోపేతంతో పాటు గ్రామ సమస్యలపై నిరంతరం స్పందిస్తూ గ్రామ అభివృద్ధి సహకరించాడని అన్నారు. వారి ఆలోచన మేరకు గ్రామాభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్,కాగిత రామచంద్రపురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, గ్రామ మాజీ సర్పంచులు గుర్రం నీలిమా గాంధీ, పాతకోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి రణబోతు రమాదేవి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్,పుట్టా రమేష్,గద్దం మల్లేష్ యాదవ్, విశ్వనాథరెడ్డి, శ్రీనివాసు,అర్జున్ రావు, సుబ్బారావు,కటికల పుల్లయ్య,వేల్పుల సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కుటుంబ పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

## ఫుడ్ కోటను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్ మాజీ డిసిసిబి సభ్యుడు గొంగిడి మహేందర్ రెడ్డి కి స్వీటు అందజేస్తున్న జింకల భరత్

ఆలేరు, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): ఆలేరు పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకుడు జింకల భరత్ కుమార్ యాదవ్ ఏర్పాటుచేసిన ఫుడ్ కోర్ట్ ను మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ ప్రారంభించారు.కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణ ప్రజలకు రుచికరమైన ఆహార వంటకాలతో భరత్ యాదవ్ ఫుడ్ కోర్ట్ ఒక మంచి సదుపాయంగా నిలుస్తుందని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి అధ్యక్షుడు గొంగిడి మహేందర్



రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్, గ్యాదపాక నాగరాజు, కోటగిరి పాండరి, పంతం కృష్ణ, బేతి రాములు, జింకల రామకృష్ణ యాదవ్, షరాబు సంతోష్, పత్తి వెంకటేష్, బీదని మధు, బీదని బాలరాజు, పూల శ్రవణ్, జూకంటి ఉప్పలయ్య, దయ్యాల సంపత్, ఎండి గోరిమియా, ఎండి ఫయాజ్, ఎండి మజార్, కాసుల శశి, ప్రీతం టింకు, కంసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు ఘనంగా సన్మానం

హాలియా,ఆగస్టు25(ప్రజా జ్యోతి) అనుముల మండలం తహసిల్దార్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బనావత్ శాంతి లాల్ నాయక్ ను టీఆర్టీఎస్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఇటీవల నాగర్ కర్నూల్ నుండి పదోన్నతిపై అనుముల మండల విచ్చేసి తాహసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన శాంతి లాల్ నాయక్ ను సోమవారం సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.ప్రజలకు చేరువగా ఉండి పారదర్శక పాలన అందిస్తానని పేర్కొన్నారు. లావుడియా కవిత బాయి,విజయ భాయి,ఈశ్వరి బాయి తదితరులు పాల్గొన్నారు.



## యూరియాను సరిపడ రైతులకు అందజేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**నార్కట్ పల్లి, ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి ):**



రైతులకు యూరియాను సకాలంలో అందించడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, బిఆర్ఎస్ పార్టీ కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ పులి పెల్లి శంకర్ రెడ్డి అన్నారు. అనంతరం వ్యవసాయ అధికారి గౌతమ్ కి ఆయన వినతి పత్రం ఇచ్చి ఆఫీసు ఆవరణలో రైతులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చెలగాటమాడవద్దని, వ్యవసాయ శాఖ మంత్రి రైతన్నలను నిర్లక్ష్యం చేయవద్దని, తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సరిపడ యూరియాను సరఫరా చేయడంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర రైతన్న గారికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ కర్నూలు మాత్రమే ఇచ్చిందని దీనివల్ల రాష్ట్రంలో రైతాంగం రోడ్డు మీదకు వచ్చి క్యూలో నిలబడి తీవ్రమైన ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరన్న, శంకర్రావు, పులిపెల్లి నర్సిరెడ్డి,నంద్యాల కర్ణాకర్ రెడ్డి, , జోగు శీను, జోగు చిన్న నాగరాజు,రాజిరెడ్డి, బత్తుల రమణారెడ్డి, సైదులు, పాల్గొన్నారు.

# పంట పొలాలను నాశనం చేస్తూకాలుష్యం వ్యర్థాలు వెదజల్లుతున్నఎల్,టి,ఆర్,లైఫ్ సైన్సెస్ ఫార్మాకంపెనీని ఎత్తివేయాలని భువనగిరి ఆర్డీఓ కార్యాలయం ముందు రైతుల ధర్నా

## రైతులకు న్యాయం చేస్తాననిఆర్డీ ఓ కృష్ణ రెడ్డి హామీ

**భువనగిరి,ఆగస్ట్ 25(ప్రజాజ్యోతి)**







యాదాద్రి భువనగిరి జిల్లా,కేంద్రంలోని తుర్కపల్లి మండలంలో, నూతనంగా,ఏర్పడినటువంటి ఇంద్రానగర్ గ్రామ శివారులో, ఉన్న రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్న ఎల్,టి,ఆర్ లైఫ్ సైన్సెస్,ఫార్మా కంపెనీని ఎత్తివేయాలని గ్రామస్తులు రైతులు సోమవారం,ఆర్డీ ఓ కార్యా లయంలో,ధర్నా నిర్వహించి ఆర్డీఓ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ,సిద్దిపేట జిల్లా జగదేపూర్ గ్రామానికి సంబందించిన,కంపెనీ నుండి విడుదల అవుతున్న కలుషిత నీటి వల్ల వ్యర్థాలు,వెదజల్లి వ్యవసాయ భూములు పంట పొలాలని నాశనం అవుతు న్నాయని అన్నారు. అదే విధంగా,కాలుష్యం వెదజల్లి ఊరు మొత్తం చీకటిగా మారుతుందని,దానివల్ల ఊర్లో నివసిస్తున్న రైతులకు ప్రజలకు ఊపిరితిత్తుల,సమస్యలు శ్వాసకోస వ్యాధులు వస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కంపెనీ నుండి వెలువడే నీటి వల్ల వ్యర్థాల వల్ల పాడి పశువులు మరణిస్తు న్నాయని కంపెనీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతం లో మేము అధికారులకు ఫిర్యాదులు చేస్తే,ఫార్మా కంపెనీ సిబ్బంది చేత మాపై దాడి చేయించారని మా పంట పొలాలకు వెళ్లకుండా దారిని పెద్ద గుంతలుగ తొవ్వి అడ్డంగా చెట్లు రాళ్లు వేశారని,మరియు మా పొలాలలో ఉన్న కడిలను ధ్వంసం చేస్తూ,అనేకరకాలుగా ఇబ్బందులు పెడుతూ భయ భ్రాంతులకు,కంపెనీ యాజ మాన్యం గురి చేస్తుందని తెలిపారు. మేము అడిగితే మీకు దిక్కున్న చోట చెప్పుకోండి ప్రభుత్వాలు మావి పోలీస్ అధికారులు మా వారు ప్రభుత్వ అధికారులు మా వారు మీరేం చేసుకుంటారో చేసుకోండి అని రైతులను సామాన్య ప్రజలను సైతం బెదిరింపులకు గురి చేస్తున్నారని. అన్నారు.

మనుషుల ప్రాణాలు మూగజీవాల, ప్రాణాలు మరియు వ్యవసాయ భూములునాశనం చేస్తున్న ఫార్మా కంపెనీని అక్కడి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భువనగిరి డివిజన్ ఆడియో కృష్ణారెడ్డి మాట్లాడుతూ కచ్చితంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఇట్టి రైతుల సమస్యను వ్యవసాయ భూములు నాశనం అవ్వ డానికి కారణమవుతున్న ఫార్మా,కంపెనీ పై కచ్చితంగా చర్యలు తీసుకొని వ్యర్థాలు. మరియు పొల్యూషన్ రాకుండా చేస్తానని హామీ ఇచ్చారు. వారు ఇచ్చిన హామీ మేరకు రైతులు వెనుదిరిగి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమం లో రైతులు,కనకయ్య నర్సింహా,గణేష్ రాజు,భాస్కర్,రవి,ఎండి హాష్మీ నర్సింహులు,వెంకటేష్ మల్లయ్య, కిష్టయ్య,సత్యం తదితరులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలి



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి) :**

గత ఐదు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన కమీషన్లు ఇప్పించాలని రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నెలకు 5000 గౌరవ వేతనం, ఇన్సూరెన్స్, హమాలీ దిగుమతి, ప్రతి నెల కమిషన్ వెంటనే ఇస్తామని నిలబెట్టుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ ను ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ చేయాలని కోరారు. ఐదు నెలలుగా కమిషన్లు ఇవ్వకపోవడంతో తమ కుటుంబాలు రోడ్ల పాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాదయ్య, మండల అధ్యక్షుడు దూడల బుచ్చయ్య, గౌరవ అధ్యక్షుడు మహేశ్వరం స్వామి, మండల ఉపాధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొండూరు శంకరయ్య, డీలర్లు కొండ్రెడ్డి లక్ష్మయ్య, బి లింగయ్య, పి సత్తయ్య, ప్రతాప్ రెడ్డి, జగదీశ్వరి, అనసూయ, వినోద, డి విజయలక్ష్మి, హేమలత, అరుణ్ కుమార్, నరసింహ, రాజు నాయక్, పాండు నాయక్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్మో సుందర్ నగర్...! చీకటి పడితే భయం... భయం..!!

## మద్యం,గంజాయి మత్తులో ఆకతాయిల వీరంగం

## రోడ్డెక్కాలంటే భయపడుతున్న మహిళలు, ప్రజలు

## అధికారులు అరికట్టాలంటున్న కాలనీవాసులు

**మిర్యాలగూడ, ఆగస్టు 25,( ప్రజాజ్యోతి ):**

'సుందర్ నగర్ ' మిర్యాలగూడలో ప్రత్యేక గుర్తింపు ఉన్న ప్రాంతం. శ్రమనే ఆయుధంగా చేసుకొని, రెక్కలు ముక్కలు చేసుకునే శ్రమజీవులు ఎక్కువగా ఉండే ప్రాంతం. మహానుభావుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జ్ఞాపకార్థంగా ఏర్పాటైన సుందర్ నగర్ లో ప్రస్తుతం చీకటి పడితే భయానక పరిస్థితులు ఎదురవుతున్నాయని, చీకటి పడితే రోడ్డెక్కాలంటే కాలనీవాసులు ముఖ్యంగా మహిళలు బిక్కుబిక్కుమనాల్సిన పరిస్థితి ఉందని, మద్యం, గంజాయి మత్తులో తాగుబోతులు వేసే వీరంగానికి అడ్డు అదుపు లేకుండా పోతుందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కుప్పలు, తెప్పలుగా అక్రమ బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయని అధికారులు కట్టడి చేయాలంటూ వాపోతున్నారు. సోమవారం సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు ఆధ్వర్యంలో కాలనీవాసులు మాట్లాడుతూ సుమారు 2500 మంది జనాభా ఉన్న సుందర్ నగర్ లో దాదాపు 25 బెల్ట్ షాపులు ఉన్నాయని, మరికొన్ని బెల్ట్ షాపులు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇందులో కొన్ని రాత్రి సమయంలో నడుస్తుండగా మరికొన్ని బార్ అండ్ రెస్టారెంట్లను తలపించేలారేయింబవళ్ళు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని అన్నారు. బెల్ట్ షాపుల మాటున గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, ఇటీవల పోలీసులు పట్టుకున్న పలు గంజాయి కేసులలో సుందర్ నగర్ కు చెందిన పలువురు పట్టు పడటమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. మద్యం,గంజాయి మత్తులో కాలనీ యువత నిర్వీర్యమైపోతున్నారని, మరికొందరు యువకులు మత్తులో రెచ్చిపోతూ రాత్రివేళ కాలనీకి వచ్చి పోయే వారిని అటకయిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని, అడిగినంత ఇవ్వకపోతే దౌర్జన్యానికి దిగుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, శృతిమించి కొందరు అఘా యిత్యాలకుపాల్పడుతున్నారని, ఈ దుర్మార్గాలను బయటకు చెప్పుకోలేక కొందరు కుమిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీకి కూత వేటు దూరంలోనే వన్ టౌన్ పోలీస్ స్టేషన్, సబ్ కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయాలు ఉన్నప్పటికీ అధికారులు దృష్టి సారించకపోవడంతో రోజురోజుకీ ఆగడాలు మితిమీరిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సుందర్ నగర్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, బెల్ట్ షాపులను, అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేయాలని, యువతను మత్తుకు దూరం చేసి మంచి మార్గంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల కుమారి, ఆర్.లక్ష్మమ్మ, బొంగరాల వెంకటయ్య, మల్లయ్య, కొండలు, నీలకంఠ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

వలిగొండ ఆగస్టు 25 ప్రజా జ్యోతి




స్థానికంగా గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న పట్టించుకునే నాదులే లేకుండా కరువయ్యారని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో మండల పరిధిలోని పులిగిల్ల వర్కట్పల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీల ముందు నిర్వహించిన ధర్నా సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు లేక స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు నిధుల లేమితో సమస్యలను పరిష్కరించకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. పులిగిల్ల నుండి కేర్చిపల్లి వరకు అధ్వానంగా మారిన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేయాలని అనేక సందర్భాల్లో ఆందోళన నిర్వహించిన అధికారులు,ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు పులిగిల్లలో పల్లె దవాఖాన నూతన భవనాన్ని నిర్మించాలనిగ్రామాల్లో కోతుల,కుక్కల బెడదను నివారించాలని డిమాండ్ చేశారు. వర్కట్పల్లి నుండి పొద్దుటూరుకు వెళ్లే మట్టి రోడ్డుపై పెద్ద ఎత్తున గుంతలు పడి ప్రజలు రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వర్కట్పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన ఈదుల వాగులో బ్రిడ్జి నిర్మాణం చేయాలని మూసి లోకి వెళ్లే తూర్పు బాటకు మరమ్మతులు చేపట్టాలని గ్రామంలో పోసిన సిసి రోడ్లకు ఇరువైపులా మట్టి పోయడం మర్చిపోయారని వెంటనే మట్టిని పోయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, పులిగిల్ల శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, వర్కట్పల్లి శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, నాయకులు దొడ్డి బిక్షపతి,వేముల నాగరాజు, మెట్టు రవీందర్ రెడ్డి, చేగురి నర్సింహ,వేముల అమరేందర్, మాదుగుల వెంకటేశం, వేముల చంద్రయ్య, వడ్డెమాని రవి, వనం యాదయ్య,వరికుప్పల నరసింహ,బుగ్గ కిష్టయ్య,గోగు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా గిరిజన పుత్రులకు అందని కాస్మెటిక్స్

### విద్యార్థులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలి

### తల్లిదండ్రులకు తప్పని ఆర్థిక భారం

### ఇందులో చదువుకునేదే పూర్తిగా పేద గిరిజనులే

### అధికారులు వీలైనంత తొందరగా విద్యార్థులకు కాస్మెటిక్ పంపిణీ చేయాలి

### రమావత్ సక్రు నాయక్ తెలంగాణ లంబాడ హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్

నల్గొండ ఆగస్టు 25(ప్రజా జ్యోతి)



స్కూలు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్న గిరిజన సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నేటి వరకు కాస్మటిక్ వస్తువులు పంపిణీ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రమావత్ సక్రు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవి నిత్యవసర%శీ% కావడంతో తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పడం లేదని మరి ఇందులో చదువుకునేదే పూర్తిగా పేద గిరిజన కుటుంబాలకు చెందిన విద్యార్థులు అని అన్నారు. గిరిజన ఆశ్రమాల్లో విద్యార్థులకు కనీసం నేటి వరకు కాస్మటిక్ వస్తువులు పంపిణీ చేయకపోవడం ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే నని తెలిపారు. జూన్ నుంచి ఆగస్టు వరకు సొంతంగా కొనుగోలు చేసిన విద్యార్థులు, గిరిజన నిరుపేద విద్యార్థులైన తోటి విద్యార్థుల దగ్గర బదులు తీసుకొని కాలం ఎల్లా బుచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఇకనైనా సంబంధిత అధికారులు తగిన చొరవ వీలైనంత తొందరగా విద్యార్థులకు కాస్మెటిక్ పంపిణీ చేయాలని తెలంగాణ లంబాడ హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన హాస్టల్ లో కాస్మెటిక్ పంపిణీ చేయని ఎడల త్వరలో జిల్లాలో ఉన్న అన్ని గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

## మారం పవిత్రకు జాతీయ ఉత్తమఉపాధ్యాయ అవార్డు

పెన్ పహాడ్ ఆగస్టు 25(ప్రజా జ్యోతి):



పెన్ పహాడ్ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మారం పవిత్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏట ప్రకటించే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 150 మంది ఉపాధ్యాయులు జాతీయ అవార్డుకు దరఖాస్తులు చేసుకోగా వారిలో సూర్యాపేట జిల్లాకు చెందిన మారం పవిత్రను జాతీయ ఉత్తమ 2025 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయురాలుగా మారం పవిత్ర పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తులు కోరిన నేపథ్యంలో ఆమె అవార్డుకు దరఖాస్తు చేసుకున్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గుర్తింపు రావడంపై పవిత్ర స్పందించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఏకైక కేంద్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.

## రాజాపేట తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న డీలర్లు.

రాజాపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)

ఐదు నెలల రేషన్ కమిషన్ చెల్లించాలని మండలంలోని రేషన్ డీలర్లు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం అధ్యక్షులు కనకుంట్ల పోచయ్య మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 300 రూపాయల కమిషన్, 5000 రూపాయల గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కమీషను రాక 5 నెలలో నుంచి హమాలి కూలీ కూడా ఇవ్వలేని దీన పరిస్థితిలో ఉన్నామని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ ఇంద్రకర్ అనిత కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండలం డీలర్ల సంఘం అధ్యక్షులు పోచయ్య, బి. వీరయ్య, ఎం. యాదగిరి, జి. శివశంకర్, ఎస్. రాజు, ఎం. బాపురెడ్డి, జి. విజయ, టి. విజయబాయి, టి.పోచమ్మ, కె. కిష్టయ్య, డి. బాలస్వామి, సిహెచ్. బాలస్వామి, ఎం. జాన్, టి. అనంతలక్ష్మి, జి. బాలచందర్, బి.సత్యలక్ష్మి తదితరులు ఉన్నారు. రేషన్ డీలర్ల ఆందోళనకు రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ సంఘీభావం తెలిపి న్యాయమైన కోరికలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## జగదేవపూర్ కు నూతన బస్సు ప్రారంభించినందుకు స్వాగతం పలికిన తండావాసులు....

రాజాపేట,ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) యాదగిరిగుట్ట డిపో నుండి రాజాపేట పుట్టగూడెం తండా వయా కొన్రెడ్డి చెరువు దొలాపూర్ జగదేపూర్ వరకు సోమవారం నూతన బస్ సర్వీస్ ప్రారంభం అయిన సందర్భంగా పుట్టగూడెం తండావాసులు ఘనంగా స్వాగతం పలికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా కండక్టర్ డ్రైవర్లు వివరాలు చెప్పారు ఉదయం 7: 00 సాయంత్రం 5:00 గంటలకి సదుపాయం ఉంటుందని వివరించారు. తొలిరోజు బస్సుకి తోరణాలు కట్టి కొబ్బరి కాయ కొట్టి పూజలు చేశారు. కోరిన వెంటనే బస్సు సౌకర్యం కల్పించిన అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి పుట్టగూడెం ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ మూడావత్ రాంజీ నాయక్ , అలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మాన్య నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, నరసింహ నాయక్, మాజీ ఉప సర్పంచ్ గోర్యా నాయక్. చందు నాయక్, రమేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, సీతారామ్ నాయక్, అజయ్ నాయక్, కీర్య నాయక్, నగేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, విజయ్ కుమార్ రేఖియా తుకారాం తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని మండపాలకు పోలీసుల పర్మిషన్ తప్పనిసరి

నాంపల్లి,ఆగస్టు,25(ప్రజా జ్యోతి):

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో మండలంలో మండపాలు ఏర్పాటు చేసి గణనాథుని విగ్రహాలు ప్రతిష్టించేవారు, తప్పనిసరిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మండపాల వద్ద డిజె సౌండ్ ఏర్పాటు చేయవద్దని, పోలీసుల పర్మిషన్ తప్పనిసరి అని నాంపల్లి పోలీసులు ప్రజలకు సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత మైకులు వాడవద్దన్నారు. భద్రత కోసం ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా మండపాలు బలంగా ఉండాలన్నారు. విద్యుత్ వైర్లను పిల్లలకు అందకుండా సురక్షితంగా మార్చుకోవాలి. ఎట్టి పరిస్థితిలో రోడ్లను పూర్తిగా బ్లాక్ చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదు. అనుమానాస్పద వ్యక్తులు కనబడితే



వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలి. సోమవారం నాంపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ విగ్రహాల ఏర్పాటు పై శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, పోలీసులు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

# సమాజ స్నేహితులు... జర్నలిస్టులు...

## మైనారిటీ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు.సయ్యద్ యూసుఫ్ బాబు

### భువనగిరి లో జరిగిన ఎం జే ఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ,ప్రమాణ స్వీకారం..

### జిల్లా అధ్యక్షులు గ ఎండీ సుజావద్దీన్

### జిల్లా ప్రధాన కార్యదర్శి గ ఎండీ ఇస్తియాక్

### కోశాధికారి గ భైరపాక సిరిల్ఎన్నిక

**భువనగిరి,ఆగస్ట్ 25(ప్రజాజ్యోతి)**







సమాజ స్నేహితులు జర్నలిస్టులు,అని మైనారిటీ,జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ బాబు అన్నారు. సోమవారం భువనగిరి లోని ముస్లిం షాదీఖానలో జరిగిన ఎం.జే.ఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మరియు సన్మాన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సమాజంలో పెరిగిపోతున్న అవినీతి, అక్రమాలను, తగ్గిపోతున్న మానవత విలువలను,సామాజిక రుగ్మతులను, జర్నలిస్టులు తమ కలాలతో వాస్తవాలను, నిర్భయంగా రాసి,ప్రజల గుండెల్లో నిలిచి పోవాల న్నారు.అసమానతలు రూపు మాపడానికి,సమాజంలో జరుగుతున్న అక్రమాలను, వైద్యుని వలె,శస్త్ర చికిత్సా చేసి,ప్రజల్లో చైతన్యం తీసుకు రావాల న్నారు.మంచి కథనాలు రాసే జర్నలిస్టులకు, ప్రజల్లో ఎల్లప్పుడు గౌరవం ఉంటుంద న్నారు.దేశ సమైక్యత,సమగ్రతలకు భంగం కలుగకుండా,ప్రజల్లో జాతీయతా భావాలను పెంపో%శీ%దించే,విధంగా మన కథనాలు ఉండాలన్నారు. ప్రముఖ న్యాయవాది,ఏ జీ పీ, ఎం.ఏ.రహీం మాట్లాడుతూ మంచి వార్తలు రాసే జర్నలిస్టులు ప్రజల గుండెల్లో నిలిచి పోతారన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదులుగా నిలువాలన్నారు.వాస్తవాలను వక్రీకరించకుండా ,నిజాయితీ గా వార్తలను రాయాలన్నారు. ఎం.జే. ఎఫ్ ప్రజలను చైతన్యం చేసే, గొప్ప సంఘం గా ఎదగాలన్నారు.ఈసందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడి గా ఎండీ సుజా ఉద్దీన్ ను,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఇస్తియాక్, కోశాధికారి భైరపాక సిరీల్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఎం.జె.ఎఫ్ గౌరవ సలహాదారులు అఖిల్ పాషా, ఇబ్రహీం బియబాని, గౌరవ ధ్యక్షులు డాక్టర్ శేక్ హమీద్ పాష,ఉపాధ్యక్షులుగా చినబత్తిని మత్యాస్,ఎండీ షరీఫ్,ఎండీ ఖుర్షీద్,ఎండీ అంజాద్, నియమించారు, అదేవిధంగా ఆర్గనైజింగ్ సెక్రటరీగా షానూరు బాబా, సహాయ కార్యదర్శులుగా, రెహమాన్,షేక్ రషీద్, తకి ఉద్దీన్,బురహన్, నియమించారు,కార్యవర్గ సభ్యులుగా, సైమన్ ఉస్మాన్ పాషా,ఫెరోజ్, ఖదీర్,ప్రచార కార్యదర్శిగా జాకీర్ నియమించారు,ఈ కార్య క్రమంలో వెంకటయ్య, ఆంధ్రయ,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్, ఆఫ్జల పాల్గొన్నారు.

## రాజాపేట నుండి రాహుల్ గాంధీకి పోస్టు కార్డుల ఉద్యమం ప్రారంభం



**రాజపేట, ఆగస్టు 25, (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ రాహుల్ గాంధీ కి పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా సోమవారం పోస్ట్ కార్డులు పంపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారుల మాట ఎత్తడం లేదని మాట్లాడుతూ ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉండి ఉద్యమకారులకు వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో రాజా పేట లోతెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు మారోజు కుమారస్వామి, ఉపాధ్యక్షుడు, పెంట సత్యనారాయణ, ఆకిరెడ్డి నరసింహులు, సందుల భాస్కర్, వేముల గోపి, మంచాల స్వరూప,బండి కల్పన, బోళ్ల వాణి, రంగ నరేష్, జల్లావెంకటయ్య, నీల బిక్షపతి, మాధోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్దేపాక నరేష్ పార్థివ దేహానికి బిఆర్ఎస్ నాయకుల నివాళి



ఆలేరు, ఆగష్టు 25(ప్రజా జ్యోతి):ఆలేరు మండలం సాయి గూడెం గ్రామానికి చెందిన ముద్దేపాక నరేష్ అనారోగ్యంతో మృతిచెందగా, బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజని బాల్ రాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్, ఉపాధ్యక్షుడు ఇంజరాజు, మొగుళ్ల దేశాయిరెడ్డి, కొండ చంద్రారెడ్డి, అంజద్, గంగదారి సత్తయ్య పాల్గొన్నారు.

## అమీర్ అలీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**హాలియా,ఆగస్టు25(ప్రజా జ్యోతి) :**

హాలియా పట్టణంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గూండా కృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల కోసం సేవా కార్యక్రమాలు,తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం చేపట్టడం




గర్వకారణం అన్నారు.అనంతరం విద్యార్థులకు బ్యాగులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మైమూన జరీనా,ఉపాధ్యాయురాలు తబస్సుం బేగం,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజాహర్ మొహినుద్దీన్,అమీర్ అలీ,గడ్డం రమణయ్య,ఖదీర్,బలరాం,గౌస్ బాబా యూసుఫ్,కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన మండల ప్రజా పరిషత్ అధికారి

**వలిగొండ ఆగస్టు 25 ప్రజా జ్యోతి**

మండలం పరిధిలోని సుంకిశాల మరియు పులిగిల్ల గ్రామాలను సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జేలంధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. అనంతరం ఆషా సిబ్బంది తోపులిగిల్ల పల్లె దవాఖానా ను సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి సిబ్బంది కి పలు సూచనలు సలహాలు అందించారు. గ్రామంలో ప్రజల ఆరోగ్యం వారికి అందుతున్న వైద్యం విషయం లో హాస్పిటల్ సిబ్బందితో చర్చించి గ్రామంలో శానిటేషన్ వర్క్ మరియు ఇతర డెవలప్మెంట్ కి సంబందించి గ్రామ కార్యదర్శి కి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జోగు సైదులు మరియు ఆయా సిబ్బంది పాల్గొన్నారు.



## పాల చైర్మన్ సంధిల భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**రాజాపేట, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్, పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు రాజపేటలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజపేట శ్రీ



రామకృష్ణ సాయి మందిరంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ నాయకులు రాజపేట మండలంలోని పలువురు ప్రముఖులు ఆర్యవైశ్య సంఘ జిల్లా నాయకులు జర్నలిస్టులు సందిల భాస్కర్ గౌడ్ కు పూలమాలలు, శాలువాలు, పుష్పగుచ్ఛంతో సత్కారం చేసి జన్మదిన శు భాకాంక్షలు చెప్పారు.

## హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన



**చింతలపాలెం ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) :**

మండలంలోని నక్కగూడెం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అందించిన మాజీ ఎంపీటీసీ తోట అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు పెద్దోజు శంకరాచారిని ప్రజలు అభినందించారు. హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల నుండి రూ.20 లక్షలు మంజూరైనట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జామా చొక్లా నాయక్, మాజీ సర్పంచ్ బాదే కాశయ్య, చిలకల శ్రీనివాసరెడ్డి, లకావత్ సైదులు, దేశినేని రామారావు, నాగేశ్వరరావు, లాలు, రుక్మా నాయక్, పప్పుజాన్, దాదాపుడే, తొండపు శ్రీనివాసరెడ్డి, సైది హుస్సేన్, తిరుపతిరావు, బత్తుల సైదిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ దొంగల కార్తీక్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహారావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..

**నడిగూడెం ,ఆగస్టు 25 ,ప్రజా జ్యోతి:**

రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసింహారావు విద్యుత్ ఘాతంతో మృతి చెందటం అత్యంత బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం నడిగూడెం మండలంలోని రత్నవరం గ్రామంలోని మృతుడు నివాసంలో నరసింహారావు చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసింహారావు మృతి చెందటం గ్రామానికి, పార్టీకి తీరని లోటని అన్నారు. నరసింహారావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారి వెంట కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్,మాజీ ఎంపీపీ యాతాకల జ్యోతి మధుబాబు,పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, మాజీ సర్పంచులు పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి,రామిని విజయవర్ధన్ రెడ్డి,



పసుపులేటి వినయ్ వర్ధన్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్,మొక్కా బిక్షపతి,గడ్డం మల్లేష్ యాదవ్,సోమగాని రవి,వేల్పుల సోమయ్య,పోలంపల్లి వీరయ్య, కటికల పుల్లయ్య, ఉమా రఘువీర్, మొలుగూరి ఉపేందర్, కలకొండ ఉపేందర్,కుటుంబ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు ఐదు నెలల కమిషన్ వెంటనే విడుదల చేయాలి



**పెన్ పహాడ్ ఆగస్టు 25(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మరియు వివిధ గ్రామాలలో ప్రభుత్వ సౌక ధరల దుకాణాలను నడుపుతున్న రేషన్ డీలర్లకు గత ఐదునెలల నుండి రేషన్ డీలర్ల కమిషన్ ఇవ్వడం లేదని వెంటనే విడుదల చేయాలని సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల తాసిల్దార్ ధారావత్తు లాలు నాయక్ కు సోమవారం రేషన్ డీలర్లు అధ్యక్షులు బెల్లంకొండ లక్ష్మి, ప్రధాన కార్యదర్శి జె శ్రీనివాస్. కోశాధికారి ఎం సర్వయ్య ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు తాసిల్దార్ లాలూ నాయక్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు ఏప్రిల్ నెల నుండి కమిషన్ రావడంలేదని రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని మూడు నెలల బియ్యం ఒకేసారి ప్రజలకు ప్రభుత్వం అందజేయడంతో ఉదయం ఏడు గంటల నుండి రాత్రి పది గంటల వరకు పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు, ప్రభుత్వం ఐదు నెలల నుండి రేషన్ డీలర్లకు కమీషన్ విడుదల చేయకుండా రేషన్ డీలర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రతి నెల కమిషన్ డీలర్లకు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలు, రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషను వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో రేషన్ డీలర్ల కమిషన్ ఒకేసారి విడుదల చేయాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి 'పనుల జాతర 'కు శ్రీకారం

### పలు గ్రామాల్లో నూతన అంగన్వాడి పంచాయతీ భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, ఆగస్టు 25,( ప్రజాజ్యోతి ):**

నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతరకు సోమవారం శ్రీకారం చుట్టారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను ప్రారంభించారు. ముందుగా అడవిదేవులపల్లి మండలంలోని బంగారి కుంట తండా వద్ద నూతన అంగన్వాడి బిల్డింగ్ కు శంకుస్థాపన, ముల్కచర్ల గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు. అనంతరం దామరచర్ల మండలం బెట్టే తండా వద్ద నూతన అంగన్వాడీ బిల్డింగ్ కు, మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో నూతన అంగన్వాడి బిల్డింగ్, సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్, అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అటు పై మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో నూతన అంగన్వాడి బిల్డింగ్, గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయినది తక్కువ సమయంలోనే ప్రజలకు సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డుల పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇలా అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించి ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు అందుకుంటుందన్నారు. అదేవిధంగా మారుమూల గ్రామాల్లో పేద పిల్లలకు పౌష్టికాహారం అందించే లక్ష్యంగా నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు మొదటి అక్షరాలు నేర్పించే పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు కావున ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పల్లెలు అభివృద్ధి బాటలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్,ఆయా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలు, జి శ్రీనివాస్, మాలి కాంతరెడ్డి, కాకునూరి బసవయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## అర్థిక సహాయం అందజేత



**వలిగొండ ఆగస్టు 25 ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన ఉండారి రామకృష్ణ భార్య ప్రీతి కొన్ని రోజుల క్రితం ఏరియా హాస్పిటల్ లో డెలివరీ కాగా శ్వాస ఆడక పోవడంతో ఇబ్బంది పడుతూ గాంధీ ఆసుపత్రిలో మరణించారు, విషయం తెలుసుకున్న ఏజేఅర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సోమవారం వారి కుటుంబ సభ్యులకు 5000వేల రూపాయలను ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ యువత ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని తహశీల్దార్‌కి వినతి.

**నడిగూడెం, ఆగస్టు 25 ,ప్రజా జ్యోతి:**

తమ సమస్యలు పరిష్కరించాలని నడిగూడెం మండల రేషన్ డీలర్లు సోమవారం తహశీల్దార్ రామకృష్ణారెడ్డికి తహశీ ల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఐదు నెలలుగా డీలర్లకు చెల్లించే కమిషన్ చెల్లించడం లేదని, పెండింగ్ లో ఉన్న తమ సమస్యలు పరిష్కారంతోపాటు కమిషన్



బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ని కలిసిన: భువనగిరి ఎంపీ చామల

భువనగిరి,ఆగస్ట్ 25



(ప్రజాజ్యోతి)సికింద్రాబాద్ లోని రైల్,నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ ని భువనగిరి పార్లమెంట్ సభ్యులు,చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి సమస్య లపై మాట్లాడారు.ఘట్కేసర్ నుండి యాదాద్రి భువనగిరి ఎంఎంటీఎస్ రైలు,భూ సేకరణ కోసం యాదాద్రి కలెక్టర్ మరియు,మేడ్చల్ కలెక్టర్ గార్లతో ఫోన్ లో మాట్లాడారు. భువనగిరి నుండి యాదాద్రి(రాయిగిరి) పనులు మొదలయ్యాయి వీటిని త్వరితగతిన,పనులు పూర్తి చేసి యాదాద్రికీ వచ్చే భక్తులకు మరియు,అప్ అండ్ డౌన్ కార్మికుల కష్టాలు తీరుతాయ న్నారు.రామన్నపేటలో ఫలక్నామా,శబరి నారాయ ణాద్రి ఎక్స్ప్రెస్ లో హాల్టింగ్, గురించి చర్చించారు. దినికి రైల్వే మేనేజర్ సనుకూలంగా స్పందించారు. వీరితోపాటు సౌత్,సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ జనరల్ మేనేజర్,ఉదయనాథ్ కోట్ల ఎంఎంటిఎస్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన

మఠంపల్లి ఆగస్టు 25 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండల కేంద్రంలో ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు ఎస్పై బాబు సూచనలతో మాంట్ ఫోర్ట్ పాఠశాలలో షీ టీమ్స్,డ్రగ్స్, సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలపైన,పోలీసు కళాబృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే.నరసింహ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి,సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు,ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని చెప్పారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు.అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను,మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలి అని అన్నారు.విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి,ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు.ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత సమాచారం,బ్యాంకు వివరాలు,ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి




సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో మాంట్ ఫోర్ట్ పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ రెడ్డి,పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సునీల్, లింగరాజు,హోమ్ గార్డ్ రవి, కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి,కృష్ణ,విద్యార్థిని విద్యార్థులు మరియు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి- ఎస్ఐ భాస్కర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి,ఆగస్టు25 (ప్రజాజ్యోతి)

పట్టణ, మండల పరిధిలో గల గ్రామాల్లో నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా నిర్వహించుకోవాలని ఎస్ఐ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమావేశంలో ఎస్ఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసుకునే ప్రతి విగ్రహానికి పోలీస్ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గ్రామాల వారిగా ప్రతి విగ్రహానికి ఒక నెంబర్ ఉంటుందని ఆ నెంబర్ ఆధారంగా నిమజ్జనం సమయంలో పోలీసుల వారికి విషయాన్ని తెలిపి నిమజ్జనం చేసుకోవాలి. గ్రామాల్లో ఉండే వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఏ రోజుకు ఆ రోజు సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలి. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పటిష్ట భద్రత చేపడతారు అన్నారు. శబ్ద కాలుష్యం కలిగించే డీజే వాయిద్యాలకు పర్మిషన్ లేదని, ఎవరైనా శబ్ద కాలుష్యం కలిగించె డీజే లను పెట్టుకున్నట్లయితే వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు చేపట్టకోని ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ట్రాన్స్కో ఏ ఈ శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారి దుర్గ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది విగ్రహాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నడ్డి వారి గూడెం నుండి డీవీకే రోడ్డు వరకు డబుల్ సిసి రోడ్డు నిర్మాణం చేయాలి

అంబులెన్స్ కూడా రాక ఇబ్బందులు పడుతున్న 9వ వార్డ్ ప్రజలు

మంచినీళ్లు రాక రోగాల బారిన పడుతున్నము

మంత్రి ఇలాకా లో రోడ్ల కోసం పాదయాత్ర

నల్గొండ ఆగస్టు 25(ప్రజా జ్యోతి)






నల్లగొండ పట్టణంలో వార్డు పరిధిలోని నడ్డివారిగూడెం మీకు రోడ్డు లేక అక్కడి ప్రజలు తీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే నడ్డివారి గూడెం నుండి దేవరకొండ రోడ్డు వరకు డబుల్ సిసి రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నడ్డివారి గూడెం నుండి మన్నెగూడెం గంధవరం అక్కలాయగూడెం దేవరకొండ రోడ్ ప్రకాశం బజార్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు పాదయాత్ర చేయడం జరిగింది అనంతరం మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా నల్గొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రోడ్డు భవనాల శాఖ మంత్రిగా 20 నెలలుగా పనిచేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లా కేంద్ర పట్టణంలో ఉన్న తొమ్మిదవ వార్డు లద్దువారి గూడానికి రోడ్డు లేక అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా రాక ప్రాణాలు పోతున్నప్పటికీ కనీసం రోడ్డు వేయాలని మంత్రి దృష్టికి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు గతంలో వైద్య మందక నలుగురు మరణించారని ఆయన గుర్తు చేశారు. నల్లగొండ పట్టణాన్ని సుందరవదనం చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఒకసారి పట్టణ శివారు ప్రాంతాలు పంచాయతీలను సందర్శించాలని విజ్ఞప్తి చేశారు 9వ వార్డు నడ్డివారిగూడెం దళితవాడ నలభై కుటుంబాలకు ఉన్నది 79 సంవత్సరాలు స్వతంత్ర కాలంలో జిల్లా కేంద్రం పట్టణ ప్రాంతం వెనుకబడి ఉందని కనీసం 108 వాహనం కూడా రాలేని పరిస్థితిలో ఉన్నదని అక్కడి ప్రజలు వాపోతున్నారు. మడ్డివారిగూడెం వరకు డబుల్ సిసి రోడ్డు నిర్మించాలని, ఇంటర్నల్ కరెంటు, ట్రిబుల్ పేస్ వేయాలని కోరారు. అలాగే మంచినీళ్లు లేక మిషన్ భగీరథ నీరు ఆగిపోయిందని అమృత స్కీం ద్వారా మంచినీళ్ల పైపులు వేయించాలని అన్నారు గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధి కోల్పోయి పట్టణాలకు వలస వచ్చి వార్డు పరిధిలోని కొన్ని కాలనీలో అద్దె ఇంట్లో ఉంటున్న పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ , అవుట రవీందర్, కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, నరసింహ, మల్లేష్, నాగరాజు, అశోక్, వీరయ్య, దేవేందర్,యాదయ్య ,వెంకన్న,సైదులు నరసింహ, పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ముందుండాలి

### మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఆగస్టు 25,( ప్రజాజ్యోతి ):



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్)అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో మండలస్థాయి క్రీడ పోటీలను ఎమ్మెల్యే బిఎల్ఆర్



ప్రారంభించారు.అండర్ 14 -17బాలికలకు వాలీబాల్, కబడ్డీ,ఖో-ఖో పోటీలు నిర్వహించారు.విద్యార్థులు క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపించి మిర్యాలగూడ మండలాన్ని రాష్ట్రస్థాయిలో పేరు నిలపాలని కోరడం జరిగింది. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా క్రీడలు నిర్వహించాలని విద్యార్థులను ప్రోత్సహించాలని పీడీలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవి నాయక్, పీడీలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రత్నం ,మనోహరి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## 120 గ్రాముల గంజాయి పట్టివేత

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)**



పట్టణ కేంద్రంలోని అయ్యప్ప దేవస్థానం వద్ద తంటి మిథున్ కుమార్ అనే యువకుడి నుంచి సుమారుగా 120 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం ఎస్ఐ భాస్కర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ సాయి కుమార్, డ్రైవరు వెంకటేశం లు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అయ్యప్ప గుడి సమీపంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉండగా అతని సంచి చూడగా గంజాయి ఉండటంతో దానిని స్వాధీనం చేసుకుని విచారించగా బీహార్ చెందిన తంటి మిథున్ కుమార్ తండ్రి తురంటీ తంటి చెప్పారు. యువకుడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.

## గరిడేపల్లిలో మన గ్రోమోర్ సెంటర్ ప్రారంభం



**గరిడేపల్లి,ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండల కేంద్రంలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మన గ్రోమోర్ సెంటర్ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ ఎంపీపీ పెండెం శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో నాణ్యమైన ఎరువులు రైతులకు అత్యంత కీలకమని, అందుకు గాను మన గ్రోమోర్ సెంటర్ రైతులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతు కష్టపడి పండించే పంటకు నాణ్యమైన ఎరువులు అవసరం. సరైన ఎరువులు సమయానికి అందితే పంట దిగుబడి పెరుగుతుంది. ఈ దిశగా నిర్వాహకులు పారదర్శకంగా, నాణ్యతతో కూడిన ఎరువులు సరఫరా చేయాలని సూచిస్తున్నాను అని మాజీ ఎంపీపీ అన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఎరువులు అందించేందుకు ఇలాంటి కేంద్రాలు ఎంతో తోడ్పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. రైతులు సరసమైన ధరలకు నాణ్యమైన ఎరువులు పొందేలా చూడడం ప్రతి నిర్వాహకుడి బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ధరావత్ శంకర్, స్థానిక రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్య లు పరిష్కరించాలని తహశీల్దార్ కి వినతి

### -గత 5 నెలలు గా కమిషన్ అందడం లేదు

నిడమనూరు,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నిడమనూరు డీలర్ల సమస్యలను పరిష్కరించాలని నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య కు డీలర్ల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు,డీలర్లు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా ప్రభుత్వం తమ కు రావాల్సిన కమిషన్ చెల్లించడం లేదన్నారు. కమీషన్ ఇవ్వక పోవడంతో రేషన్ డీలర్ల జీవితాలు గడవడం భారంగా మారిందన్నారు. కమిషన్ కూడా పెంచాలని డిమాండ్ చేశారు. రేషన్ పంపిణీ కేంద్రాల నిర్వహణ భారంగా మారిందన్నారు.అద్దెలు, కరెంటు బిల్లులు చెల్లించ లేక పోతున్నామన్నారు. ప్రభుత్వం రేషన్ డీలర్ల ను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డీలర్లు వెంకన్న,సైదాచారీ,రాముడు, నాగయ్య, పాల్గొన్నారు.



# తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే

**స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తాను చాటాలి**

**మాజీ ఎంపీ బూర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి**

**చౌటుప్పల్ లో బిజెపి మండల కార్యాలయం ప్రారంభం**

**చౌటుప్పల్ ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి ) :**

తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి లు దీమా వ్యక్తం చేశారు. చౌటుప్పల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి మండల పార్టీ కార్యాలయం ను సోమవారం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలోని ఇండియా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో బిజెపి



అభ్యర్థుల విజయం కోసం పార్టీ శ్రేణులు అంతా కలిసి ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పన, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు రమణగోని శంకర్, దూడల బిక్షం, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య, భత్తుల జంగయ్య, చినుకుని మల్లేశం, ఊడుగు వెంకటేశం, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి, కాయితి రమేష్ గౌడ్, మునగాల తిరుపతిరెడ్డి, యాస అశోక్ రెడ్డి, పబ్బతి శేఖర్, నాటి మల్లేష్ గౌడ్, పర్నే శ్రీనివాస్ రెడ్డి, పి శ్రీనివాస్ చారి బర్మ నాగరాణి నూనె మాధవి దిండు భాస్కర్ గౌడ్ కట్ట కృష్ణ మునగాల తిరుపతిరెడ్డి, బోయ సంజీవ, రాధారపు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**నల్లగొండ వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**నేరస్తులకు రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల దృష్ట్యా కౌన్సెలింగ్**



**నల్గొండ ఆగస్టు 25(ప్రజా జ్యోతి)**

చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ప్రజా శాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పలు రకాల నేరాలు చేసి, రౌడీషీట్లు నమోదైన 20 మందికి అలాగే పాత నేరస్తులకు రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల దృష్ట్యా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐమాట్లాడుతూ.. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు.

## మట్టి ప్రతిమల్ని పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

**కోదాడ టౌన్,ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి, శ్రీధర్ పేర్కొన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని కోదాడ పట్టణంలో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత సన్నే శశికుమార్ దంపతుల సహకారంతో 500 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణం దెబ్బతింటుందని ప్రతి ఒక్కరు పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారుగండ్ల ప్రవీణా రాజశేఖర్, రంగారావు, వెంపటి ప్రసాద్, భార్గవి తదితర పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి

**మమ్మల్ని వేధింపులకు గురి చేస్తున్నారు**

**నల్గొండ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా కేంద్ర లోని సోమవారం ప్రజావాణిలో ఇంజం చంద్రకళ రమణారెడ్డి లు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి నాకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరు వారికి విద్యాబుద్ధులు పెళ్లిళ్లు చేసి జీవితంలో స్థిరపడడానికి ఎంతో తోడ్పాటు అందించడం జరిగింది నా యొక్క చిన్న కుమారుడైన ఇంజం దయాకర్ రెడ్డి, కోడలు స్వప్న కలిసి నా పేరు మీద గల మిర్యాలగూడలోని ఇంటి నెంబర్ 30 -128/1 లోని నూకల వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర నల్గొండ జిల్లా నందు నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు నా పేరు మీద గల ఇంటిని వారు ఆక్రమించుకోవాలని చూసి నేను నా కోడలుకు ఇల్లు వికరించినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టులో కేసులు వేయడం జరిగింది తద్వారా మొత్తం అన్ని వ్యవసాయ భూముల పైన మొత్తం 22 కేసులు వేసి మమ్మల్ని వేధింపులను గురి చేయడం జరుగుతుంది కావున తమరు దయ ఉంచి తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం అనుసరించి పోషణ అనగా తిండి బట్ట వసతి గూడు కలిసి ఉండడం జరుగుతుంది. మాకు గూడు నిరాశలమై మేము బయటకు బ్రతకడం మేము మా కష్టార్జితంతో కట్టుకున్న ఇంటిలో మా చిన్న కుమారుడు కోడలు మాత్రమే ఉండడం జరుగుతుంది దయచేసి సబ్ కలెక్టర్ మిర్యాలగూడ కోర్టు కేసులో ఉన్నదని ఉత్తర్వుల సంఖ్య 2576/2024. తేదీ22/7/2024 ఇచ్చిన ఉత్తర్వులు పై అప్పీల్ చేయడం గురించి వారు ఇచ్చిన తీర్పు మాకు సంతృప్తికరంగా లేనందున తమరిని ఆశ్రయించడం జరిగింది కావున వయోవృద్ధులమైన మాకు ఇల్లును ఇప్పించి న్యాయం చేయగలరని కోరారు.

## పెన్షన్ ఉద్యోగుల హక్కు ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి : లింగమొల్ల దర్శన్ గౌడ్

ఆలేరు, ఆగస్టు 25(ప్రజా జ్యోతి) :2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సి.పి.ఎస్ విధానం అమలవడంతో రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ సౌకర్యం లేక వృద్ధాప్యంలో ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సి.పి.ఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపమైందని తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం ( టి జి సి పి ఎస్ ఇ యు) రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.సెప్టెంబర్ 1న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న ఆత్మగౌరవ సభలో రాష్ట్ర వ్యాప్తంగా సి.పి.ఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీగా పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక భద్రత ఉంటేనే వృద్ధాప్యంలో ఆత్మగౌరవంతో జీవనం సాగుతుంది. సి.పి.ఎస్ విధానం కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. కాబట్టి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం తప్పనిసరి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో సి.పి.ఎస్ ఉద్యోగులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు.